మన
భానుపురి
ఇది సూర్యాపేట వార్తల ఉషాకిరణం

శుక్రవారం 9 అక్టోబర్ 2026 ఎడిటర్ :- బచ్చు పురుషోత్తం పేజీలు :- 2

ఘనంగా శ్రీ పార్వతి పరమేశ్వరుల కళ్యాణం

భానుపురి/సూర్యాపేట కల్చరల్

మాస శివరాత్రిని పురస్కరించుకొని సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శ్రీ సంతోషి మాత దేవాలయంలో గురువారం శ్రీ పార్వతి పరమేశ్వరుల కళ్యాణాన్ని దేవాలయ అర్చకులు బట్టారం వంశీకృష్ణ శర్మ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్వతి, గంగాదేవి శివుడు , చండీశ్వరుడు ఉత్సవ విగ్రహాలకు నూతన వస్త్రములు అలంకరించి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మండపంపై శాస్త్రోక్తంగా కళ్యాణ తంతు నిర్వహించారు. అంతకుముందు మూలవిరాట్ శ్రీసత్య సాంబశివ స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు.భక్తులు స్వామివారి కళ్యాణాన్ని ఆసాంతం తిలకించారు. ఈ సందర్భంగా దేవాలయ అధ్యక్షులు బ్రాహ్మణపల్లి మురళీధర్ మాట్లాడుతూ 2026 ఆంగ్ల సంవత్సరము నుండి ప్రతినెలా మాస శివరాత్రి రోజున ఉదయం 10 గంటలకు శ్రీ పార్వతీ పరమేశ్వరుల కళ్యాణం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పెళ్ళికాని యువతీ యువకులు ఈ కళ్యాణంలో పాల్గొన్నట్లయితే శీఘ్రముగా కళ్యాణము జరిగి ఒక ఇంటి వారు అవుతారని తెలిపారు. కళ్యాణ అనంతరం భక్తులకు ప్రసాద వితరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ ప్రధాన కార్యదర్శి పబ్బ ప్రకాశరావు కోశాధికారి కొత్త మల్లికార్జున్, ఉపాధ్యక్షులు సోమా శ్రీశైలం సహాయ కార్యదర్శులు బ్రాహ్మణపల్లి బాలచంద్రుడు దేవరశెట్టి సోమయ్య, కమిటీ సభ్యులు కక్కిరేణీ పద్మ, బ్రాహ్మణపల్లి తరంగిణి, ప్రొద్దుటూరు విజయలక్ష్మి,మోదుగు లక్ష్మారెడ్డి, ఓరుగంటి కనక రత్నం, వెంపటి కాత్యాయని, దుస్సా పుష్ప,సహాయ అర్చకులు అశోక్ మిశ్రా దేవాలయం మేనేజర్ బచ్చు పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

ఈ నెల 14 న బుల్లెట్ ట్రైన్ సాధన మెగా బతుకమ్మ ఉత్సవాలు

భానుపురి /సూర్యాపేట కల్చరల్

బుల్లెట్ ట్రైన్ సాధించడమే లక్ష్యంగా మహిళలు ఉద్యమ దారి పట్టారు. సూర్యాపేట మీద వెళ్లాల్సిన బుల్లెట్ ట్రైన్ పక్కదారి పట్టిస్తున్న కుట్రదారులకు వ్యతిరేకంగా కొనసాగుతున్న బుల్లెట్ ట్రైన్ సాధన ఉద్యమంలో భాగస్వాములు అయ్యేందుకు సిద్ధమయ్యారు. ఈనెల 14 న పట్టణంలోని సద్దల చెరువు ట్యాంక్ బండ్ పై బుల్లెట్ ట్రైన్ మెగా బతుకమ్మ ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు మహిళా సంఘం గురువారం ప్రకటించింది. సిపిఐ పట్టణ కార్యాలయంలో జరిగిన సమావేశంలో మహిళా జేఏసీ ఏర్పాటు చేసి బుల్లెట్ ట్రైన్ బతుకమ్మ ఉత్సవాలను నిర్వహించాలని తీర్మానించారు. ఈ మెగా బతుకమ్మ ఉత్సవాల్లో సుమారు 500 మంది మహిళలు పాల్గొంటున్నారని బుల్లెట్ ట్రైన్ సాధన మెగా బతు కమ్మ ఆటతో పాలకుల కళ్ళు తెరిపించాలని మహిళా జేఏసీ కన్వీనర్ వెలుగు వనిత తెలిపారు. ఈ మెగా బతుకమ్మ ఉత్సవాల్లో పట్టణశీ లోని అన్ని వర్గాల మహిళలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సందర్భంగా జేఏసీ నూతన కమిటీ ఎంపిక చేశారు. ఈ కార్యక్రమశీలో మాజీ మున్సిపల్ చైర్మన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ, కొత్తపెల్లి రేణుక, మద్దెల జ్యోతి పొదిల వెంక`టమ్మ, కంచర్ల నరసమ్మ,యర్కచర్ల శోభారాణి, పానుగంటి భవాని,జలగం సు గుణ, మమత, జ్యోతి, సుజాత లక్ష్మమ్మ, ఎస్కే మాలాంబి,అంజమ్మ తదితరులు పాల్గొన్నారు.

మార్కెట్ కమిటీ చైర్మన్‌గా స్పందన రాజీవ్ నియామకం

భానుపురి /నేరేడుచర్ల

హుజూర్‌నగర్ నియోజకవర్గంలోని నేరేడుచర్ల నూతన మార్కెట్ కమిటీ చైర్మన్‌గా చలసాని స్పందన రాజీవ్ నియమితులయ్యారు.భారీ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో ఆయనకు ఈ బాధ్యతలు దక్కాయని పేర్కొంటూ పలువురు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు హర్షం వ్యక్తం చేశారు.నూతన మార్కెట్ కమిటీ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టనున్న చలసాని స్పందన రాజీవ్‌కు పలువురు అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు. మార్కెట్ కమిటీ పరిధిలో రైతులు, వ్యాపారులు ఎదుర్కొంటున్న సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో పాటు, మార్కెట్ అభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలిపిన వారు నూతన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించి మార్కెట్ కమిటీ అభి వృద్ధికి తన వంతు కృషి చేయాలని కోరారు. చైర్మన్‌గా ఆయన పదవీకాలం విజయవంతంగా కొనసాగాలని ఆకాంక్షిస్తూ పలువురు అభినందనలు తెలిపారు.

నూతన జిల్లాలకు దశాబ్ది పూర్తి సందర్భంగా ఈ నెల 10న 2కెబి రన్

బానుపురి /సూర్యాపేట టౌన్

గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్యంగా నూతన జిల్లాలు ఏర్పడి ఈ నెల 10కి దశాబ్దకాలం పూర్తవుతున్న సందర్భంగా సూర్యాపేట జిల్లా బీఆర్ఎస్ ఆధ్వర్యంలో దశాబ్ది ఉత్సవాలు నిర్వహించడం జరుగుతుందని మాజీ రాజ్యసభ సభ్యులు, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు బడుగుల లింగయ్య యాదవ్ తెలిపారు. ఈ మేరకు సూర్యాపేట జిల్లా బి.ఆర్.ఎస్ ఆధ్వర్యంలో ఈ నెల 10న శనివారం ఉదయం 6గంటలకు సద్దుల చెరువు బతుకమ్మ ఘాట్ నుంచి కొత్తబస్టాండ్ వరకు 2కెబి రన్ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ 2కెబి రన్ లో సూర్యాపేట, తుంగతుర్తి, కోదాడ, హుజూర్నగర్ నియోజకవర్గాలకు చెందిన ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, అన్ని వర్గాల ప్రజలు అభిమానులు పెద్ద ఎత్తున తెలుపు టీ షర్టులు ధరించి పాల్గొనాలని కోరారు. 2016 అక్టోబర్ 10న మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ ప్రభుత్వంలో పరిపాలన వికేంద్రీకరణలో భాగంగా నూతన జిల్లాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గతంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా ఉన్న సందర్భంలో మేళ్ల చెరువు, తిరుమలగిరిలతో పాటు ఇతర దూర ప్రాంతాల నుంచి జిల్లా కార్యాలయాలకు వెళ్ళాలంటే ప్రజలు ఎంతో ఇబ్బందులు పడ్డారని గుర్తు చేసారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో కేసీఆర్ నాయకత్వంలో మాజీ మంత్రి, సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి సూర్యాపేటను జిల్లాగా చేయడంతో ప్రజలకు ఎంతో మేలు జరిగిందన్నారు. జిల్లా కేంద్రం అయిన తరువాత సూర్యాపేటలో జిల్లా కార్యాలయాలతో పాటు మెడికల్ కళాశాల వంటి సౌకర్యాలు అందుబాటులోకి రావడమే కాకుండా ఎంతో అభివృద్ధి జరిగిందన్నారు. అందుకే ఈ నూతన జిల్లాలు ఏర్పాటైన దశాబ్ది ఉత్సవాలను జిల్లాలో పండుగ వాతావరణంలో బిఆర్ఎస్ నిర్వహించడంతో పాటు నూతన జిల్లాలతో జరిగిన అభివృద్ధిని, మేలును ప్రజలకు వివరిస్తామన్నారు. ఈనెల 10న ఉదయం 6గంటలకు జరిగే 2కెబి రన్లో బిఆర్ఎస్ శ్రేణులతో పాటు అన్ని వర్గాల ప్రజలు, అభిమానులు పాల్గొని విజయవంతం చేయాల్సిందిగా పిలుపునిచ్చారు.

ఉద్యమాల పురిటి గడ్డ నుండి బుల్లెట్ ట్రైన్ తరలించే దమ్ము ఎవడిచ్చాడు

భానుపురి /సూర్యాపేట టౌన్

పోరాటాల పురిటిగడ్డ సూర్యాపేట కు మంజూరైన బుల్లెట్ ట్రైన్ ని తరలించ కపోయే దమ్ము ఎవరిచ్చారని తెలంగాణ రక్షణ సేన రాష్ట్ర నాయకులు సయ్యద్ ఇస్మాయిల్ జిల్లా అధ్యక్షురాలు కృష్ణవేణి అన్నారు. బుల్లెట్ రైలు సాధన ఆధ్వర్యంలో చేపడుతున్న రిలే నిరాహార దీక్షలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పాల్గొనగా వారికి సంఘీభావం తెలిపి మాట్లాడారు. తెలంగాణ సాయుధ పోరాటాలు భూస్వామ్య ఉద్యమాల చరిత్ర కలిగిన సూర్యాపేట జిల్లాకు కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన బుల్లెట్ ట్రైన్ తరలింపు కుట్రలు ప్రజలు ఐకమత్యంగా తిప్పికొట్టాలని ఆయన పిలుపు నిచ్చారు. ప్రధాన పార్టీలు బుల్లెట్ ట్రైన్ జాతీయ రహదారి 65 సూర్యాపేట మీదుగా వెళ్లే విధంగా రాష్ట్రస్థాయిలో తీర్మానాలు చేయించి పక్కదో పట్టకుండా చూడాల్సిన అవసరం ఉంది. అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిన సూర్యాపేట పై ఎప్పుడు కుట్రలు జరుగుతూనే ఉన్నాయని అయినా ప్రజలు ఉద్యమ పోరాటాలతో సాధించుకుంటున్నారన్నారు. దీక్షలో పాల్గొన్న సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి డేవిడ్ కుమార్, కురుకుంట్ల సైదులు, నాగ య్య, దుర్గయ్య ,నర్సిరెడ్డి, సింహాద్రి నర్సక్క ప్రవీణ్, శ్రీ ప్రియ , కిరణ్ శ్రీహాన్, పాల్గొనగా చలమల్ల నరసింహ, జర్నలిస్టు భూపతి రాములు, వెలుగు వనిత, సట్టు నాగయ్య, భయ్యా మల్లికార్జున్ , శోభ, మాధవరెడ్డినర్సయ్య, తదితరులు సంఘీభావం తెలిపారు.

మోత్కుపల్లి నర్సింహులు ను కలిసిన సర్వోత్తమ్ రెడ్డి

భానుపురి/హైదరాబాద్

మాజీ మంత్రి సీనియర్ రాజకీయ నాయకులు మోత్కుపల్లి నర్సింహులు ని మర్యాద పూర్వకంగా కలిసిన నల్లగొండ--ఖమ్మం--వరంగల్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి. ఈ సందర్భంగా గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో పార్టీ కార్యక్రమాలు, ఎన్నికల ప్రచార నిర్వహణ, గ్రాడ్యుయేట్ ఓటర్లను సమన్వయం చేసుకోవడం తదితర అంశాల పై ఇరువురు చర్చించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు పోతు భాస్కర్, ప్రజా సంగ్రామం దినపత్రిక ఎడిటర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు సగరపు ప్రసాద్, మున్సిపల్ కౌన్సిలర్ కొండపల్లి దిలీప్ రెడ్డి తదితరులు ఉన్నారు.

రాపిడ్ గ్రేడింగ్ సిస్టమ్' యాప్ విడుదల

భానుపురి/సూర్యాపేట

పాఠశాలల్లో విద్యార్థుల మార్కులు, గ్రేడింగ్, ప్రగతి నివేదికల తయారీ ప్రక్రియను సులభతరం చేసేందుకు రూపొందించిన 'రాపిడ్ గ్రేడింగ్ సిస్టమ్' మొబైల్ యాప్‌ను మోడల్ స్కూల్స్ అదనపు సంచాలకులు శ్రీనివాస చారి గురువారం అధికారికంగా ఆవిష్కరించారు. ఇమాంపేట తెలంగాణ మోడల్ స్కూల్‌కు చెందిన పోస్ట్ గ్రాడ్యుయేట్ టీచర్ చిట్టిప్రోలు శ్రీనివాస్ ఈ ప్రైవేట్ యాప్‌ను స్వయంగా అభివృద్ధి చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస చారి మాట్లాడుతూ, విద్యా వ్యవస్థలో సాంకేతికతను మరింతగా వినియోగించడం ద్వారా ఉపాధ్యాయుల రోజువారీ పనిభారాన్ని తగ్గించేందుకు ఈ యాప్ ఎంతగానో దోహదపడుతుందని తెలిపారు. ఈ యాప్ కేవలం ప్రభుత్వ పాఠశాలలకే కాకుండా ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల ఉపాధ్యాయులు మరియు యాజమాన్యాలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు. ప్రస్తుతం ఈ యాప్ గూగుల్ ప్లే స్టోర్‌లో అందుబాటులో ఉందని తెలిపారు.

-యాప్‌లోని ప్రధాన ప్రత్యేకతలు

ఆఫ్‌లైన్ ఆన్‌లైన్ సేవలు, ఇంటర్నెట్ సదుపాయం లేకపోయినా యాప్ ఆఫ్‌లైన్‌లో పనిచేస్తుంది. నెట్‌వర్క్ అందుబాటులోకి వచ్చిన వెంటనే డేటా క్లౌడ్‌లో భద్రపరచ బడుతుంది.

తల్లిదండ్రులకు సమాచారం: విద్యార్థుల మార్కులు, హాజరు, ప్రగతి నివేదికలను ఎస్ ఎంఎస్ లేదా వాట్సప్ ద్వారా తల్లిదండ్రుల మొబైల్‌కు పంపవచ్చు.

-ఆటోమేటిక్ గ్రేడింగ్

మార్కులు నమోదు చేయగానే గ్రేడ్లు, ర్యాంకులను ఆటోమేటిక్‌గా లెక్కిస్తుంది.ఒకే క్లిక్‌తో ప్రోగ్రెస్ కార్డులు విద్యార్థుల ప్రగతి పత్రాలను ఒకే క్లిక్‌తో డౌన్‌లోడ్ చేసుకుని ముద్రించు కోవచ్చు. పరీక్షల నిర్వహణ సులభతరం 10వ తరగతి ఇంటర్నల్ మార్కులను క్రోడీకరించడంతో పాటు, జంబ్లింగ్ విధానంలో పరీక్షల సీటింగ్ ప్లాన్‌ను వేగంగా సిద్ధం చేయవచ్చు.

-ప్రత్యేక శ్రద్ధ అవసరమైన విద్యార్థుల గుర్తింపు

చదువులో వెనుకబడిన విద్యార్థులతో పాటు ప్రతిభావంతులైన విద్యార్థులను సులభంగా గుర్తించి, వారికి తగిన విద్యా ప్రణాళికలు రూపొందించేందుకు ఈ యాప్ ఉపయోగపడుతుంది.మోడల్ స్కూల్ ఉపాధ్యాయుడిగా పనిచేస్తూ స్వయంగా ఆలోచించి, సాంకేతిక నైపుణ్యంతో ఈ ప్రైవేట్ యాప్‌ను రూపొందించి ఉపాధ్యాయ లోకానికి అందుబాటులోకి తీసుకువచ్చిన చిట్టిప్రోలు శ్రీనివాస్‌ను ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందించారు.ఈ యాప్ ఆవిష్కరణ కార్యక్రమంలో TMSTA రాష్ట్ర అధ్యక్షులు భూతం యాకమల్లు, శంకర్ నాయక్ తదితరులు పాల్గొని యాప్ పనితీరుపై హర్షం వ్యక్తం చేశారు.

కోరం కనకయ్య ని కలిసిన సర్వోత్తమ్ రెడ్డి

భానుపురి/ ఇల్లందు

ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య ని మర్యాద పూర్వకంగా కలిసిన నల్లగొండ--ఖమ్మం--వరంగల్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి. ఈ సందర్భంగా గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో పార్టీ కార్యక్రమాలు, ఎన్నికల ప్రచార నిర్వహణ, గ్రాడ్యు యేట్ ఓటర్లను సమన్వయం చేసుకోవడం తదితర అంశాలపై ఇరువురు చర్చించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ,రైతు సంక్షేమ కమిషన్ సభ్యులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు రాంరెడ్డి గోపాల్ రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు పోతు భాస్కర్, రాంరెడ్డి చరణ్ రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్ కొండపల్లి దిలీప్ రెడ్డి తదితరులు ఉన్నారు.

అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ని కలిసిన సర్వోత్తమ్ రెడ్డి

భానుపురి/హైదరాబాద్

తెలంగాణ ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ మరియు వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రివర్యులు, జిల్లా ఇంచార్జ్ మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ని మర్యాద పూర్వకంగా కలిసిననల్లగొండ--ఖమ్మం--వరంగల్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి. ఈ సందర్భంగా గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో పార్టీ కార్యక్రమాలు, ఎన్నికల ప్రచార నిర్వహణ, గ్రాడ్యుయేట్ ఓటర్లను సమన్వయం చేసుకోవడం తదితర అంశాలపై ఇరువురు చర్చించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు పోతు భాస్కర్, మున్సిపల్ కౌన్సిలర్ కొండపల్లి దిలీప్ రెడ్డి తదితరులు ఉన్నారు.

సూర్యాపేటను కరువు జిల్లాగా ప్రకటించాలి

భానుపురి /సూర్యాపేట టౌన్

జిల్లాలో నెలకొన్న తీవ్ర వర్షాభావ పరిస్థితుల కారణంగా వరి పంటలు ఎండిపోతున్నా ప్రభుత్వం స్పందించకపోవడం పట్ల సీపీఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. సూర్యాపేట జిల్లాను వెంటనే కరువు జిల్లాగా ప్రకటించి, కరువు సహాయక చర్యలను యుద్ధప్రాతిపదికన చేపట్టాలని డిమాండ్ చేశారు. గురువారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని మల్లు వెంకట నరసింహారెడ్డి భవన్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాలో రైతులు ఎంతో ఆశతో సాగు చేసిన వరి పంటలకు అవసరమైన సమయంలో నీరు, విద్యుత్ అందక పొలాల్లోనే పంటలు ఎండిపోతున్నాయని అన్నారు. పంట చేతికందే సమయంలో విద్యుత్ కోతలు విధించడం వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని పేర్కొన్నారు.కరెంట్ కోసం రైతులు పొలాల వద్ద పడిగాపులు కాయాల్సిన పరిస్థితి ఏర్పడిందని, రోజుకు కేవలం 6 గంటల వరకు మాత్రమే విద్యుత్ అందుతున్న పరిస్థితుల్లో వ్యవసాయం ఎలా సాధ్యమవుతుందని ఆయన ప్రశ్నించారు. ప్రభుత్వం వ్యవసాయానికి 24 గంటల ఉచిత విద్యుత్ ఇస్తున్నామని చెబుతున్నా క్షేత్రస్థాయిలో పరిస్థితి

అందుకు భిన్నంగా ఉందని అన్నారు. పంటలకు కీలకమైన సమయంలో విద్యుత్ కోతలు విధించడం వల్ల మోటార్లు నడవక, నీరు అందక వరి పంటలు ఎండిపోతున్నాయని తెలిపారు.రైతుల పంటలను కాపాడేందుకు రోజుకు కనీసం 18 గంటల నిరంతరాయ విద్యుత్ సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. మరోవైపు విద్యుత్ చార్జీల పేరుతో ట్రూ-అప్ చార్జీల భారాన్ని ప్రజలపై మోపడం సరికాదని అన్నారు. ఇప్పటికే నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదలతో సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఇప్పుడు విద్యుత్ చార్జీల భారం మోపితే పేద, మధ్యతరగతి కుటుంబాలపై మరింత ఆర్థిక ఒత్తిడి పెరుగుతుందని అన్నారు. ట్రూ-అప్ చార్జీలను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.గ్రామీణ ప్రాంతాల్లో తాగునీరు, పశువులకు మేత, సాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని కోరారు.

రాహుల్ గాంధీ అరెస్టును ఖండిస్తూ చివ్వెంలలో దిష్టిబొమ్మ దహనం

భానుపురి/చివ్వెంల

రాహుల్ గాంధీ అరెస్టును నిరసిస్తూ చివ్వెంల మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం మండల కేంద్రంలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేసి నిరసన వ్యక్తం చేశారు. చివ్వెంల మండల పార్టీ అధ్యక్షులు ధరావత్ వీరన్న నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షులు గుడిపాటి నర్సయ్య పాల్గొని మాట్లాడారు.ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలు చేస్తున్న పోరాటాన్ని చూసి కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం భయపడుతోందని గుడిపాటి నర్సయ్య అన్నారు. కేంద్ర ప్రభుత్వం సీఈసీ జ్ఞానేష్ కుమార్‌ను అడ్డుపెట్టుకొని కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా ఉన్న వారి ఓట్లను తొలగించేందుకు కుట్ర చేస్తోందని ఆయన ఆరోపించారు.సామాన్య ప్రజల ఓటు హక్కును కాపాడేందుకు రాజ్యాంగాన్ని చేతబట్టి నిరసన వ్యక్తం చేస్తున్న ప్రియాంక గాంధీ పట్లపోలీసులు

వ్యవహరించిన తీరు ఆక్షేపణీ యమని అన్నారు. ప్రజల ఓటు హక్కు, ప్రజాస్వా మ్య పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ నిరంతరం పోరాడుతుందని తెలిపారు. ప్రజాస్వా మ్య హక్కులను కాపాడేందుకు దేశ ప్రజలు ఐక్యంగా నిలవాల్సిన అవసరం ఉందని గుడిపాటి నర్సయ్య పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ముప్పారపు నాగేశ్వరరావు జన్మదిన వేడుకలు

భానుపురి/సూర్యాపేట టౌన్

వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్, ఆధ్యాత్మికవేత్త, వ్యాపారవేత్త ముప్పారపు నాగేశ్వరరావు 52 వ జన్మదినం సందర్భంగా ఆర్యవైశ్య మిత్ర మండలి ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు ఆర్యవైశ్య నాయకులు పాల్గొని ముప్పారపు నాగేశ్వ రావుని శాలువాలతో సన్మానించారు. అనంతరం ఫ్రూట్ కటింగ్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మిత్రమండలి నాయకులు పోతుగంటి వెంకటేశ్వర్లు కలకోటలక్ష్మయ్య, తప్పి గాంధి,వెంపటి శభరినాథ్, మాజి కాంగ్రెస్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్, గుండా శ్రీధర్, బచ్చు పురుషోత్తం, మంచాల శ్రీనివాస్ గుప్తా,తెరటపల్లి సతీష్, యోగి, శ్రీకాకోళపు రాము,వుప్పలంచు కృష్ణ, చిత్తలూరి శ్రీధర్, గజ్జల మురళి, బెలిదె ముకుందం, మాడుగుల మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

భానుపురి/కట్టంగూర్

పేద వర్గాల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ ధ్యేయమని కట్టంగూర్ సర్పంచ్ ముక్కామల శ్యామల శేఖర్ అన్నారు.మండల కేంద్రంలోని రేషన్ షాప్ నంబర్--02 వద్ద రేషన్ స్మార్ట్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం లో పేద కుటుంబాలకు అండగా నిలుస్తూ అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి పేదవాడి కడుపు నింపాలనే లక్ష్యంతో సన్న బియ్యం పంపిణీ చేస్తూ, అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. రేషన్ స్మార్ట్ కార్డుల ద్వారా అర్హులైన కుటుంబాలకు మరింత పారదర్శకంగా రేషన్ సరుకులు అందుబాటులోకి వస్తాయని అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ కోరారు. రేషన్ స్మార్ట్ కార్డుల పంపిణీతో లబ్ధిదారుల్లో ఆనందం వ్యక్తమైంది. ఈ కార్యక్రమంలో ఆర్ఐ రామారావు, జీపీఓ అల్లావుద్దీన్, మేడి మల్లికార్జున్, ఉపసర్పంచ్ గుండు రాంబాబు, వార్డు సభ్యులు ఏనుగు సైదులు, ఏకుల సుజాత సైదులు, శ్రీరామ్ సంధ్య వీరేశం, చిక్కుల శివాని లింగస్వామి, కానుగు శ్రీను, ఐతగోని సైదమ్మ, కట్టంగూర్ ఓబీసీ సెల్ పట్టణ అధ్యక్షుడు మాదగోని సురేందర్ గౌడ్, మహిళలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

శ్రీ వాసవి సేవా సమితి జాతీయ మహిళా అధ్యక్షురాలు జన్మదిన వేడుకలు

భానుపురి/వనపర్తి

శ్రీ వాసవి సేవా సమితి జాతీయ మొదటి మహిళా అధ్యక్షురాలు డాక్టర్ పూరి సురేష్ శెట్టి సతీమణి పూరి చంద్రకళ 53వ జన్మదిన సందర్భంగా శ్రీ వాసవి సేవా సమితి వనపర్తి జిల్లా మహిళా సంఘం ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నదానము తో పాటు ఉదయం అల్పాహారము నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా అధ్యక్షురాలు కొండూరు దివ్య నవీన్ ప్రధాన కార్యదర్శి శ్వేతా కళ్యాణ్ ఉపాధ్యక్షురాలు నాగబండి రాణి, సునీత, కళ్యాణి, కల్పన శ్రీ వాసవి సేవా సమితి రాష్ట్ర కోఆర్డినేటర్ దర్శి ప్రవీణ్ కళ్యాణ్ పట్టణ అధ్యక్షుడు మారం గోవిందు గుప్తా వాసవి క్లబ్ అధ్యక్షుడు ఆకుతోట రాఘవేందర్, రాజూరి స్వామి, మనీ, పాండు తదితరులు పాల్గొన్నారు.